
# మన - ఊరు
# మన - చరిత్ర

పెద్దధన్వాడు గ్రామం, జోగులాంబ గద్వాల జిల్లా,
రాజోలి మండలం.


K. Maheswari
B.SC. (M.P.CS) E/M
Degree III[rd] year
2003302446 8037

-: సత్యమేవ జయతే :-

స్వాగతం సుస్వాగతం




తెలంగాణ రాష్ట్రం, జోగులాంబ గద్వాల జిల్లా, రాజోలి మండలంలో ఒక చిన్న మారుమూల గ్రామం పెద్ద ధన్వాడ. మా గ్రామంలో 1000 గడపలకు పైగా ఉన్నాయి. మా గ్రామం ఎంతో విస్తీర్ణం. చాలా పెద్దదిగా ఉంటుంది.

1) భౌగోళిక నైసర్గిక స్వరూపం :-

i) జల వనరులు :-

మా గ్రామానికి సమీపంలో "తుంగభద్ర నది" ప్రవహిస్తుంది. ఈ తుంగభద్ర నది నుండి వచ్చే కాలువల ద్వారా మా పంట పొలాలు పచ్చ చీరను కట్టుకొన్నట్లు మా యొక్క కంటికి ఎంతో ఆహ్లాదకరంగా కనిపిస్తాయి.

ii) వనరులు :-

మా గ్రామంలో నల్లరేగడి, బంకమట్టి, ఎర్ర నేలలు మరియు సౌడి నేలలు ఉన్నాయి. ఇందులో నల్లరేగడి భూమిలో వరి పంటలను ఎక్కువగా సాగు చేస్తారు. మిగతా భూమిలో వరి, పత్తి, మిరప, మొక్కజొన్న మరియు నువ్వులు వంటి పంటలను సాగు చేస్తారు. మా పొలాల దగ్గర కొండలు, గుట్టలు ఉన్నాయి. మా గ్రామంలో 50 ఎకరాల బీడు భూమిని మా గ్రామ ప్రజలకు ధనిక వర్గం వారు ఇచ్చి వెళ్లారు. కావున ఆ భూమిలో మా గ్రామ ప్రజలందరు ఉమ్మడి వ్యవసాయాన్ని సాగు చేస్తున్నారు.

మా నివాస ప్రాంతాలకు మా పొలాలకు దగ్గరగా ఉంటాయి. మా నివాస ప్రాంతంలో కొన్ని పూరి గుడిసెలు మరియు ఇండ్లు ఉంటాయి.

2) 1) చారిత్రక అంశాలు :-

మా గ్రామం 19 సంవత్సరంలో ఏర్పడింది. మొదటగా మా ఊరిని ధన్వాడ అని అనేవారు. కాలానుగుణంగా పెద్దధన్వాడగా మార్పు చెందింది.

మా ఊరిలో "ఆంజనేయ స్వామి" దేవాలయం మరియు "శ్రీ లక్ష్మీ చెన్నకేశ్వర స్వామి" దేవాలయం ఉంది. ప్రతి సంవత్సరం మే నెలలో శ్రీ లక్ష్మీ చెన్నకేశ్వర స్వామి కళ్యాణం సందర్భంగా పెద్ద జాతరను నిర్వహిస్తాము. మరియు మా గ్రామ సమీపంలో "మారెమ్మ" అనే దేవత ఆలయం ఉన్నది. "తుంగభద్ర నది పై ప్రాజెక్టును నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించడం" జరిగింది. మా గ్రామ ప్రజలను వేరొక గ్రామానికి వెళ్ళమని నోటీసులు జారీ చేసారు. అప్పుడు ఎంతో మహిమలు కలిగిన "మారెమ్మ" అవ్వ దానికి అప్పుడు ప్రాజెక్టును నిర్మించడానికి వేసిన పిల్లర్లను కూల్చివేసింది మరియు దాన్ని నిర్మించడానికి వెళ్ళిన కూలీలను బలి తీసుకుంది. ఆ తర్వాత ఈ దేవత మహిమను చూసి ప్రభుత్వం ప్రాజెక్టును నిర్మించడం ఆపివేయడం జరిగింది.

అందువల్ల మా ప్రజలు ఆ దేవతకు ఆలయాన్ని నిర్మాణం జరుగుతుంది. ఏడాదికి ఒకసారి జాతరను నిర్వహిస్తారు. ఇందులో చుట్టు ప్రక్కల గ్రామ ప్రజలు కూడా పాల్గొంటారు.

మా గ్రామంలో "భీరప్ప స్వామి" దేవాలయం ఉన్నది. మా గ్రామ ప్రజలందరు ఈ స్వామిని పూజిస్తారు. అందులో కురువ ప్రజలను పూజారులుగా నియమిస్తారు. భీరప్ప స్వామి బయట పల్లకీని వేరొక గ్రామంలో ఉన్న పల్లకీలతో పాటు మడి విజయవంతంగా తిరిగి వస్తుంది. మరియు మా గ్రామంలో క్రైస్తవులకు "చర్చి" ఉన్నది. మరియు మసీదులు కూడా ఉన్నాయి. ఏడాది ఒకసారి వచ్చే పీర్లపండుగను ఎంతో వైభవంగా జరుగుతుంది.

vi) మా గ్రామంలోని ప్రజలు ఉదయం పొలాలకు వెళ్ళి సాయంకాలం తిరిగి వస్తారు. వరి పంట ద్వారా వచ్చిన గడ్డిని పశువులకు మేతగా నిల్వ చేస్తారు. మా గ్రామ ప్రజలు వేరే గ్రామాలకు వెళ్ళి కూలీలు చేస్తారు. మా గ్రామ ప్రజలు "ఉపకార హామీ పథకం" కింద వేతనాన్ని పొందుతారు.

వర్షాకాలంలో పనులు ఎక్కువగా ఉండటం వల్ల వారికి ఎక్కువ వేతనాలు ఉంటాయి. యాసంగి పంటలు ఎక్కువగా వారికి తక్కువ వేతనాలు ఉంటాయి సాగు చేయకపోవడం కారణంగా

3) ఆర్థిక అంశాలు :-

i) మా గ్రామంలో వరి, కందులు, గోధుమలు, పత్తి, మిరప, మొక్కజొన్నలు, ఉల్లిగడ్డలు, మరియు నువ్వులు వంటి వివిధ పంటలను సాగుచేస్తారు.

అప్పటి కాలంలో సేంద్రియ ఎరువులను ఉపయోగించేవారు
కాబట్టి అప్పుడు తక్కువ మొత్తంలో ఎక్కువ డబ్బులు
సంపాదించేవారు. కాని సాంకేతిక మార్పుల కారణంగా రసాయన
ఎరువులు వాడటంతో రైతులు నష్టాలు పొందుతున్నారు.

(ii) వృత్తులు :-

మా గ్రామంలో చాకలి, కుమ్మరి, బట్లోళ్ళు, మంగళ్ళోళ్ళు,
కంసలోళ్ళు, తెలుగు వాళ్ళు, ఎరుకలి వారు, కురువ వాళ్ళు ఉన్నారు.
వారి వెనుకటి వృత్తులను ఇప్పటికి కూడా అలాగే కొనసాగిస్తున్నారు.
వారి వృత్తులు వారికే కాకుండా మిగతవారికి కూడా ఎంతో
ఉపయోగపడుతున్నాయి.

(iii) విద్యుత్ :- విద్యుత్ సౌకర్యం లేని కాలంలో మా గ్రామంలో
ని ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పగటి సమయంలో
కాలువ నీటికి ఎంతో మంది రైతులు ఉండటం వల్ల కొంతమంది
రాత్రి వేళల్లో వెళ్ళి తమ పంట పొలాలకు నీరు పెట్టేవారు.
ఆ సమయంలో వారు వర్షానికి, చలికి తట్టుకొని, కొన్ని సందర్భా
లలో పాము కాటుకి గురయ్యి మరణించడం జరిగింది.

(iv) పాడి పశువులు :- మా గ్రామంలో ఆవులు, గేదెలు, కోళ్ళు,
గొర్రెలు చాలా పెంచేవారు. ఆవులు, గేదెలు ఎక్కువగా ఉండటం
వల్ల మా గ్రామ ప్రజలకు పాల కొరత ఉండేది కాదు. పశువుల
ద్వారా వచ్చిన ఎరువులను పంటపొలాలకు వేయడం ద్వారా
అధిక దిగుబడి లభించేది.

v) **పాఠశాల సౌకర్యాలు** :- నాటి కాలంలో మా పాఠశాలలో ఎలాంటి సౌకర్యాలు ఉండేవి కావు. తరగతులు చెప్పడానికి ఉపాధ్యాయులు ఉండేవారు కాదు. నాటి కారణంగా గ్రామంలోని పిల్లలందరూ తమ తల్లిదండ్రులతో కలిసి పొలాలకు వెళ్ళేవారు. కాలానుగుణంగా మా పాఠశాల సౌకర్యాలకు పూనుకుంది. మా పాఠశాలకు స్వరాష్ట్ర రెడ్డి మేడం వచ్చినప్పుడు అభివృద్ధి వైపు అడుగులు వేసింది. మా పాఠశాల ఆవరణం చుట్టూ పట్టమైన గోడను నిర్మించింది. ముందుభాగాన రకరకాల పూలమొక్కలను నాటించింది. ఇంటింటికి వెళ్ళి పిల్లల యొక్క తల్లిదండ్రులను అడిగి, గ్రామంలోని పిల్లలు మా పాఠశాలకు వచ్చేవిధంగా చేసింది. పిల్లలకు uniforms, books మరియు ప్రత్యేక తరగతులను ఇచ్చింది. మరింత ఎంతో అనుభవం కలిగిన ఉపాధ్యాయులు పిల్లలకు పాఠాలను బోధిస్తున్నారు. తమ పిల్లలను ప్రవేట పాఠశాలకు పంపించే తల్లిదండ్రులు. ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలకు పంపిస్తున్నారు. కాకపోతే మాగ్రామంలోని పాఠశాలలో 8 వ తరగతి వరకు మాత్రమే ఉంది. పై తరగతులు చదవడానికి మా ప్రక్క గ్రామం తాండ్రపాడుకు వెళ్తున్నారు. కావున ఈ ఒకటి సమస్యను ప్రభుత్వం తమ దృష్టికి తీసుకువెళ్ళి, ఈ ఒకటి సౌకర్యాన్ని కల్పించాలని అనుకుంటున్నాను. మరియు నేను మా పాఠశాలలో చదివినందుకు చాలా గౌరవపడుతున్నాను. మా పాఠశాలలో ఇప్పుడు కరెంటు సౌకర్యం ఉంది. పిల్లలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తమ చదువును కొనసాగిస్తున్నారు.

వీధి దీపాలు :- అప్పటి కాలంలో వీధిదీపాలు ఉండేవి కావు. రాత్రి సమయంలో ప్రజలు తమ జీవనాన్ని చీకటిలో ఎన్నో ఇబ్బందులు పడుతూ కొనసాగించారు. మా నాన్నగారికి 9 సం॥ వయస్సు ఉన్నప్పుడు వీధిదీపాలను వేయించారు అని చెప్పారు. మా రమేష్ సర్పంచ్‌గారు వీధి దీపాలు పాడైతాయిన వెంటనే వేరొక కొత్త దీపాలను వేయిస్తారు. అప్పుడు వీధుల్లోన ఎంతో వెలుగుతోపాటుమా కళ్ళలో ఎంతో సంతోషం ఉంటుంది.

తోటలు, వ్యాపారాలు :- మా గ్రామంలో అనేక రకాల తోటలు ఉన్నాయి. బంతి పూల తోటలు, కనకాంబరాల తోటలు ఉన్నాయి. మరియు టమాట తోటలు, బీరకాయ, కాకరకాయ మరియు మోసంబి తోటలు ఉన్నాయి. సాయంకాలం వేళ పాఠశాల విద్యార్థులందరు తోటలకు వెళ్ళి, ఆటలు ఆడుకుంటారు. ముసలి వారు కూడా తోటలకు వెళ్ళి తమ సమయాన్ని గడుపుతుంటారు.

మా గ్రామంలో చిన్న చిన్న వ్యాపారాలు ఉన్నాయి. కిరాణం, బట్టల వ్యాపారాలు ఉన్నాయి. ఇక్కడ ప్రజలు ఎద్దులను, బర్రెలను అమ్మకం, కొనడం వంటి వ్యాపారాలు చేస్తారు.

ప్రత్యేక పండుగలు :- కొత్త సంవత్సరంలో వచ్చే "ఉగాది" పండుగను ప్రత్యేకంగా జరుపుకుంటారు. మరియు మే నెలలో జరిగే జాతరను కూడా జరుపుకుంటారు. జాతరకు ముందు రోజు మా గ్రామ ప్రజలందరూ తుంగభద్ర నది తీరానికి వెళ్ళి, నైవేద్యాలు తయారుచేస్తారు. భీరప్ప స్వామి పల్లకిని

నదిలోకి తీసుకువెళ్తారు. మహిళలందరూ తమ నైవేద్యాలను తీసుకొని నదిలోకి వెళ్ళి, ఇసుకతో 9 దేవతా మూర్తులను నిర్మించి పూజ చేస్తారు. పూజా అంతా అయిపోయాక పూజారి శంకారాగంతో పూజను ముగిస్తారు. దేవుడికి నైవేద్యాలను సమర్పిస్తారు. మరియు మా గ్రామంలో సంక్రాంతి, వినాయక పౌర్ణమి, దసర పండుగలను ప్రత్యేకంగా జరుపుతారు.

ముస్లిం ప్రజలు రంజాన పండుగను ఎంతో వైభవంగా చేస్తారు. నెల రోజులు తమ ఉపవాసాలను నియమ నిష్టలతో కొనసాగిస్తారు. మరియు యస్సి ప్రజలు గుడ్ ఫ్రైడే, క్రిస్మస్ పండగలను ప్రత్యేకంగా జరుపుకుంటారు.

మా గ్రామంలోని హిందూప్రజలు శ్రీ కార్తీకమాస పండుగ సమయంలో, ప్రజలు ఉదయం 4 గం|| సమయం అప్పుడు నిద్రలేచి, తుంగభద్ర నదికి వెళ్ళి స్నానాలు చేసి, నది మధ్యలో ఉన్న శివలింగానికి పూజలు చేసి తమ దీపాన్ని ఆకులో పెట్టి నదిలోకి వదులుస్తారు. అది ఎంతో దూరం వెలుతూ వెళ్ళి ఆరిపోతుందని చూస్తారు. ఎకువ దూరం వెళ్తుతూ వెళ్ళి తమ కోరికలు నెరవేరుతాయని మాగ్రామ ప్రజల యొక్క నమ్మకం.

మా గ్రామంలో చరిత్ర తెలిసిన వయోవృద్ధులు ఉన్నారు. నేను మా తాతగారైన కృష్ణ కుప్పా తేవస్య నం అడిగాను. మా తాతగారు తెలంగాణ ఉద్యమంలో జరిగిన విషయాలను చెప్పారు. ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణకు స్వాతంత్ర్యం వచ్చినప్పుడు, హైదరాబాదుకు సంబంధం ఇంకా రాలేదు. అప్పుడు హైదరాబాదులో ఉన్న మా తాతగారి రజాకార్ స్నేహితులు తెలంగాణ వస్తుందన్న సంతోషంలో హైదరాబాద్ రాష్ట్రంలో ఉన్న వారలకు తెలియకుండా రహస్యంగా ఒక గదిలోకి వెళ్ళి, మిఠాయిలు పంచుకున్నారు. అని మా తాతగారు నాకు చెప్పారు. అప్పటి కాలంలో ఉత్తరాల ద్వారా సమాచారాన్ని పంపించుకునే వారు.

మా తాతయ్య గారికి 6 మంది అన్నదమ్ములు ఉండేవారు. అందులో మల్లయ్య అనే తాతగారు. ఇంత చదువుకున్నాడు. మా గ్రామంలోని ప్రజలు ఉత్తరాలు, పత్రికలు రాయించుకొని వాన్న తాతగారి దగ్గరకి వచ్చేవారు.

మా గ్రామంలో ఉన్న వయోవృద్ధులలో మల్లయ్య అనే వ్యక్తి అప్పటి కాలంలో సర్పంచిగా నిలబడుతుండేవాడు.

అప్పటి కాలంలో ఓటు వేసేహక్కు అనేది ఉన్నత వర్గాలు, ధనవంతులకు మాత్రమే ఉండేది. మరియు అప్పటి కాలంలో గ్రామంలోని ఒక మంచి వ్యక్తిని ఎన్నుకొని వారికి వ్యవహారాలను అప్పజెప్పేవారు. కాని ఇప్పటి కాలంలో డబ్బులకు లొంగి, ఆలోచించకుండా ఓటువేస్తున్నారు.

**పారిశుద్ధ్య వ్యవస్థ :-** అప్పటికాలంలో మా గ్రామం అపరిశుభ్రంగా ఉండేది. మా గ్రామంలో పూరి గుడిసెలు ఉండేవి. వాటి ముందు మురికి కాలువలు ఉండేవి. వాటి పై వాలే దోమల వల్ల ప్రజలు అనారోగ్యాలకు లోనయ్యారు. తడి చెత్తను మరియు పొడి చెత్తను రోడ్లపై పడివేసేవారు. కాలానుగుణంగా మా గ్రామంలో పూరి గుడిసెలు పోయి, ఇండ్లను నిర్మించుకున్నారు. ప్రజలు తమ తమ ఇండ్ల ముందర మురికి నీరు పోయే విధంగా కాలువలు తీసి, వాటి పై దోమలు వాలకుండా బండలను వేసారు. ఇంటి ముందర రోడ్లను వేయించారు.

మా గ్రామంలో ప్రజలు తడి చెత్తను మరియు పొడి చెత్తను వేరుచేసి, ఉదయం గ్రామంలోకి వచ్చే చెత్త బండిలో వేస్తారు. ఆ చెత్తను మొత్తం మా గ్రామంలో ఉన్న ఒక విశాలమైన ప్రదేశంలో వేస్తారు. రీసైక్లింగ్ చేసే వస్తువులు ఉంటే వాటిని వేరుచేస్తారు. మా గ్రామంలోని సర్పంచ్ గారు రోడ్లపై చెత్తను పారివేస్తే ₹100 జరిమానా విధించడం అనే నియమమును పెట్టారు. మరియు రోడ్లను శుభ్రం చేయడానికి కొంత మందిని నియమించారు.

**జీవన గతులు :-** అప్పటికాలంలో రైతుల స్థితిగతులు ఈ విధంగా ఉండేవి. రైతులు అప్పటి కాలంలో సేంద్రియ ఎరువులను ఉపయోగించేవారు. భూమి సారవంత పెరిగి అధిక దిగుబడి వచ్చేది. అప్పటి కాలంలో ఇటువంటి సాంకేతిక యంత్రాలు లేకపోవడం వలన

ఆరోగ్య పరిస్థితి :

ప్రతి ఒక్కరికి పని ఉండేది మరియు వేతనం పొందేవారు. మరియు అప్పటి కాలంలో వారికి పోషకాలు, విటమిన్ల గురించి తెలియకపోయినా కూడా, సరైన ఆహార పదార్థాలు తినేవారు. మరియు చాలా శక్తివంతంగా ఎటువంటి రోగాలు లేకుండా ఉండేవారు. మరియు అప్పటి కాలంలో ఏదైనా రోగం వస్తే వారికి ముక్కాల్లు ఆధ కొట్టించేవారు. వారికి ప్రథమ చికిత్స మాత్రమే అందుబాటులో ఉండేది. మా గ్రామం చాలా దిగువన ఉన్నందున ఎటువంటి సమాచారం ఉండేది కాదు. అప్పటి కాలంలో వైద్యశాలకి వెళ్ళేటప్పుడు. కాలినడక, ఎద్దుబండి పై వెళ్ళేవారు.

అప్పటి కాలంలో ఇంట్లో ఆవరణం చుట్టూ గోడలు ఉండేవి కావు. కావున ప్రతి ఒక్కరు రాత్రి అన్నం తిన్న తరువాత ఒక చోట గుమికూడి ఒకరి కష్టాలను, బాధలను మరియు సంతోషాలను పంచుకునేవారు.

కాని ఇప్పటికాలంలో. రైతులు రసాయన ఎరువుల ను ఉపయోగిస్తున్నారు. అందువలన భూమి సారవంతత తగ్గి దిగుబడి రావడం లేదు. ఇప్పటికాలంలో ప్రతి ఒక ఆహారపదార్థం కల్తీ అవుతుంది. ఏ పదార్థం తిన్నా కూడా సరైన పోషకాలు అందడం లేదు. ఇప్పటికాలంలో అనేక రకాల వైద్య సౌకర్యం ఉన్నది. ప్రతి ఒక్క రోగానికి విరుగుడు కనుకొన్నారు.

మరియు వేరొక ప్రాంతానికి వెళ్ళడానికి అనేక రకాల వాహనాలు అందుబాటులో ఉన్నాయి. మరియు ఇప్పటి కాలంలో సాంకేతిక యంత్రాలు ఉండటం వల్ల మా గ్రామంలోని ప్రజలకు పని దొరకడం లేక వేరొక గ్రామాలకు కూలీలు వెళ్ళేవారు. ఇప్పటి కాలంలోని ప్రజలు ఒకరికి ఒకరు పట్టించుకోవడం మానేసారు. ఎవరి ఇంటి దగ్గరలో వారు ఉంటున్నారు. సాంకేతిక జ్ఞానం పెరిగే కొద్దీ మనుషుల మధ్య సంబంధాలు దూరమవుతున్నాయి.

**వృత్తుల మధ్య సమస్యలు :-** మా గ్రామంలో అనేక రకాల వృత్తుల వారు ఉన్నారు. రైతులకు సంబంధించిన నాగలి కొడవళ్ళు, గొడ్డళ్ళు వంటి వ్యవసాయ పనిముట్లను. వడ్రంగి వారు చేస్తారు. మరియు ఇరుకలి వారు చాటలు, బుట్టలను అల్లి గ్రామంలో అమ్ముతారు. చాకలి వారు ఇండ్లలో శుభకార్యాలు జరిగినప్పుడు పట్టు బట్టలను ఉతుకుతారు. మరియు తెలుగు వారు నదిలో చేపలు పట్టి గ్రామంలో అమ్ముకుంటారు. మరియు కొంటాళ్ళు తమ రిటేల్ కిరాణం ద్వారా అన్ని వస్తువులను అందుబాటులో ఉంచుతారు. మంగలి వారు కూడా తమ వృత్తిని నిర్వహిస్తారు. ఈ విధంగా మా గ్రామంలో ఎవరి వృత్తి వారు చేసి, ఎటువంటి లోటు లేకుండా సంతోజీవనం గడుపుతున్నారు. మరియు ఆటోలను నడిపేవారు కూడా ఉపాధి వలన వేరొక ప్రాంతానికి వెళ్ళటానికి మా గ్రామంలోని ప్రజలు ఇబ్బందులు లేకుండా ఉన్నారు. ఈ విధంగా మా గ్రామంలో ఎవరి వృత్తి వారు సక్రమంగా నిర్వహిస్తారు.

## సామాజిక అంశాలు :-

మా గ్రామంలో అనేక కులాలు మరియు మతాలు ఉన్నాయి.

మా గ్రామంలో కురువ, రెడ్డి, బోయ, ఎరుకలి, కంసాలి, వడ్రంగి, కుమ్మరి, మంగలి, చాకలి, నాయక్, ఇడిగా, తెలుగు వంటి కులాలు ఉన్నాయి. మా గ్రామంలో మా యొక్క ఇల్లు ఇడిగా అనే కులం వారి ఇంటి పక్కన ఉన్నది. మేం అందరూ ఎప్పుడూ కలిసి ఉంటాము. ఎవరి ఇంటిలోనైనా శుభకార్యాలు ఉన్నా అందరం కలిసి జరుపుకుంటాము. మా గ్రామములో పొలాలు వేరు వేరు కులాల వారివి మా పొలాల పక్కన ఉంటాయి. ఒకరి పొలం పని అయిపోయిన తరువాత ఒకరి పని చేసుకుంటాము. మధ్యాహ్న భోజన సమయంలో అందరం ఒకే దానిలో కలిసి తింటాము.

మా గ్రామంలో హిందూ, క్రిస్టియన్స మరియు ముస్లింల మతాల వారు ఉన్నారు. హిందువులు క్రిస్టియన్సని కొంచెం చిన్న చూపుతో చూస్తారు. ముస్లింస్ మా గ్రామంలో చాలా తక్కువ సంఖ్యలో ఉన్నారు. హిందువులు అధిక సంఖ్యలో ఉన్నారు. ఆ క్రిస్టియన్సను తాకితే తలపై నీళ్ళు చిలకరించుకునే అలవాటు ఇంకా మా గ్రామంలో కొనసాగుతుంది. హిందువులు తమ యొక్క దేవాలయం లోకి క్రిస్టియన్స మరియు ముస్లింస్‌లను రానివ్వరు. ఈ విధంగా మా గ్రామంలో మతాల వారి మధ్య అనేక విభేదాలు ఉన్నాయి. ఈ విభేదాలు కేవలం చదువులేని వారు. మాత్రమే చూపిస్తారు.

చదువుకున్న వారు, చిన్నపిల్లలు ఇలాంటి విభేదాలు చూయించరు. కానీ మా గ్రామంలో ఉన్న విభేదాలు ఉన్న ప్రత్యేకంగా పలకరించుకుంటారు.

## సాంస్కృతిక అంశాలు:-

### అక్షరాస్యత – విద్యాభ్యాసం:-

అప్పటికాలంలో చదువు విలువ తెలియకపోవడం, చెప్పేవారు లేక మరియు చదువుకోవడానికి వీలులేని వసతులు లేకపోవడం వల్ల మా గ్రామంలో అక్షరాస్యత చాలా తక్కువగా ఉండేది. కాలానుగుణంగా ప్రజలలో మార్పు రావడం, ప్రభుత్వం చదువుకోవడం వల్ల కలిగే లాభాలను మరియు జ్ఞానాన్ని గుర్తుచేయడం వల్ల తల్లిదండ్రులు తమ పిల్లలను చదువుకోవడానికి పంపించారు. అప్పటికాలంలో "రాత్రిబడి" చదువు కూడా జరిగింది. రైతులకు తమ సంతకాన్ని నేర్పించడం. మరియు వేలి ముద్రలు వాడటం వల్ల మోసాలు అధిక దగాబడి. జరుగుతాయి. అనే విషయాన్ని చెప్పేవారు. మరియు అప్పటికాలంలో కొలువులు ఎక్కువగా ఉన్న కూడా చదువుకునేవారు చాలా తక్కువగా ఉన్నారు.

కానీ ఇప్పుడు చాలా మంది చదువుకుంటున్నారు. మా గ్రామంలో అక్షరాస్యత పెరగడం శుభవార్త లాంటిది. కానీ ప్రభుత్వం 7 సం॥ రాల నుండి కొలువు వేయకపోవడం వల్ల, తమ చదువును వదిలేసి వ్యవసాయం చేస్తున్నారు.

మన స్వతంత్ర సమరయోధులు ఎందరో ప్రాణాలు అర్పించారు
కృష్ణా జలాలు పంపకం కూడా అన్ని ప్రాంతాలకు
ఉద్యోగాలు కేటాయింపు వంటి అన్యాయాలు జరిగాయి

తెలంగాణ - ప్రస్తుతం - ముఖ్యమంత్రి

జూన్ 2, 2014 న ప్రత్యేక "తెలంగాణ" రాష్ట్రం
ఏర్పాటు అయింది. కొత్తగా ఏర్పడిన రాష్ట్రంలో "పరి-
పాలన" సులభతరం చేయడానికి జిల్లాల పునర్విభజన
జరిగింది. అనేక మార్పులు జరిగాయి. మన రాష్ట్రంలో 33 జిల్లాలు
ఉన్నాయి. ప్రతి ఇంటికీ మంచినీరు అందించాలని
మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ నల్లా నీరు,
మరియు చెరువులకు మిషన్ కాకతీయ ద్వారా పునరుద్ధరణ
పనులు చేపట్టి చెరువులను పునరుద్ధరించారు.
రైతు బంధు పథకం ద్వారా రైతులకు
రైతులకు "ఎకరానికి ₹5000" పెట్టుబడి సాయం అందిస్తున్నారు.
పెట్టుబడి సాయం అందిస్తున్నారు. మరియు రైతులకు ఉచిత
విద్యుత్ మరియు సబ్సిడీ విత్తనాలు అందిస్తున్నారు.
అందిస్తున్నారు. పేద ప్రజలకు డబుల్ బెడ్రూమ్ ఇళ్లు
కూడా కట్టిస్తున్నారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్
పథకాల ద్వారా పేదింటి ఆడపిల్లల పెళ్లిళ్లు
గురుకుల పాఠశాలలు స్థాపించబడ్డాయి. అనేక సంక్షేమ పథకాలు

పిల్లలవరకూ చదువుకుంటున్నారు. మా గ్రామంలో నీటి కుంటలను తవ్వడం వల్ల నీటి కొరత లేకుండా మరియు భూగర్భ జలాలు పెరగడం వల్ల పొలాలలో బోరు బావులు వేసినప్పుడు. నీరు పొంగి పొర్లుతుంది. మా గ్రామంలోని ముసలివారికి ₹2000 పింఛను రావడం వల్ల వారు ఎవరిపై ఆధారపడకుండా మరింత ఎవరి సహాయం లేకుండా జీవిస్తున్నారు, వితంతువులకు, వికలాంగులకు ₹3000 పింఛను రావడం వల్ల వాళ్ళ జీవనవిధానానికి సహాయపడుతుంది.

మా గ్రామంలో "ఉపాధిహామీ పథకం" కింద వానాకాలం సమయంలో పని దొరుకుతుంది. మరియు వారు రుణాలను పొందుతున్నారు. మా గ్రామంలోని ప్రజలకు "రైతు బీమా పథకం" లభిస్తుంది. ఈ విధంగా మా గ్రామంలో అభివృద్ధి పథకాలను ఎన్నో చేపట్టారు.